## ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం
## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, తిరుపతి

# వ్యవసాయ ఆవిష్కరణలు మరియు అంకుర సంస్థలకు ఆహ్వానం

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిధిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, తిరుపతి నందు నెలకొల్పబడిన అగ్రి ఇంక్యుబేటర్ సంస్థ వారు 5వ బ్యాచు ప్రారంభిస్తున్న సందర్భంలో వ్యవసాయ మరియు దాని అనుబంధ రంగాలలో నూతన ఆవిష్కరణలతో అంకుర సంస్థలను ఏర్పాటు చేసుకోదలచిన ఔత్సాహికులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహ పరిశోధనా సంచాలకులు డా.పి.రాజశేఖర్ తెలిపారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వారి ఆర్.కె.వి.వై రాప్తారు పథకం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం కలిగించే దిశగా విన్నూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలను చేయగల ఔత్సాహికులు విద్యార్హతతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. 2019 లో ప్రారంభించి ఇప్పటి వరకూ 4 బ్యాచులను విజయవంతంగా పూర్తి చేసి అందులో 3 బ్యాచులలో ఎంపిక కాబడిన 41 మంది ఔత్సాహికులకు రూ.2.88 కోట్ల గ్రాంటు మంజూరు కాగా మొదటి విడతగా రూ.1.42 కోట్లను పంపిణీ చేశామని ఇంక్యుబేటర్ ప్రధాన అధికారి డా.పి.బాల హుస్సేన్ రెడ్డి తెలిపారు. 4వ బ్యాచ్ వారి గ్రాంటు మంత్రిత్వ శాఖ నుండి విడుదల కావల్సి ఉందని ఆయన తెలిపారు.

ఈ 5 వ బ్యాచులో వ్యవసాయం లో కానీ పశుపోషణ లో కానీ చేపలు, రొయ్యల పెంపకం లో కానీ పట్టు సాగులో కానీ, సరఫరా గొలుసు నిర్వహణలో కానీ విలువ ఆధారిత సేవలలో కానీ, ఫుడ్ ప్రాసెసింగ్ లో కానీ, వ్యవసాయ అనుబంధ రంగాలలో ఇంఫర్మేషన్ టెక్నాలజీ వినియోగం వంటి విభిన్న అంశాలలో విన్నూత్న ఆలోచనలు కలిగిన ఔత్సాహికులకు రెండు విభాగాల క్రింద ఇంక్యుబేటర్ ద్వారా సహకారం అందిస్తామని బాల హుస్సేన్ రెడ్డి తెలిపారు.

***సంకల్ప్ 2022 వెర్షన్ 2.0:*** రైతాంగ సమస్యలకు పరిష్కారం చూపే సరికొత్త అలోచనలు కలిగి అంకుర సంస్థను ఏర్పాటు చేయదలచిన ఔత్సాహికులకు రెండు నెలల పాటూ శిక్షణ ఇచ్చి కమిటీ ద్వారా ఎంపిక అయిన వారికి రూ.5.00 లక్షల వరకూ ఆర్థిక సహకారం అందిస్తారు. వీరికి రెండు నెలలపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటూ నెలకు రూ.10000/- భత్యము కూడా ఇస్తారు.

***సంవృద్ధి 2022 వెర్షన్ 2.0 :*** ఇప్పటికే అంకుర సంస్థ ను ఏర్పాటు చేసుకొని కొద్ది స్థాయిలో వ్యాపారం చేసుకొంటున్న వారు దానిని ఎక్కువ స్థాయిలో అభివృద్ధి, విస్తరణ చేపట్టడానికి రెండు నెలల పాటూ శిక్షణ ఇచ్చి కమిటీ ద్వారా ఎంపిక అయిన వారికి రూ.25.00 లక్షల వరకూ ఆర్థిక సహకారం అందిస్తారు.

ఆసక్తి, అర్హత ఉన్నవారు డిసెంబరు 15 వ తేదీ వరకూ www.angraurabitpt.org వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారుల అలోచనలు కమిటీ వారు పరిశీలించి ఉత్తమ అలోచనలను ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ కు ఎంపిక చేస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం 94416 70829 నెంబరులో సంప్రదించవచ్చని సూచించారు.